నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్ బుధవారం 30, జూలై,2025

# కుట్టు మిషన్లు తుప్పు పడుతున్నాయి లబ్దిదారులకు ఇవ్వండి: మాజీ జడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా



**ఎల్లారెడ్డిపేట జూలై 29 నవభూమి:**ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 23:లి పేద ముస్లీం మహిళల ఆర్థిక సాధికారత కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్?? కార్పోరేషన్ కింద మంజూరు చేసిన కుట్టు మిషన్లను ఎప్పుడు ఇస్తారని జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా జిల్లా అధికారులను అడిగారు. మంగళవారం ఓ ప్రకటనలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సిరిసిల్ల నియోజక వర్గానికి సుమారు రూ.40లక్షల వ్యయంతో 405 కుట్టు మిషన్లను మంజూరు చేయగా అప్పటి లబ్దిదారుల జాబితాను రద్దు చేసి నూతన లబ్దిదారులు అర్జీ పెట్టుకోవాలని అధికారులు చెపుతుండటంతో ముస్లీం మహిళల్లో అయోమయం చోటు చేసుకున్నదన్నారు. ప్రభుత్వం మారడం మిషన్లపై కేసీఆర్ చిత్రపటంతో ఉన్న స్టిక్కర్లు తొలగించకపోవడంతో పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం నిలిపి వేసింది. 2023 అక్టోబర్ 10న సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ నియోజక వర్గానికి చెందిన పది మంది లబ్దిదారులకు పంపిణీ చేయగా మిగతావి అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేయాలనుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్నికల కోడ్ రాగా పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికలు ముగిసి ప్రభుత్వం మారడంతో లబ్దిదారులైన పేద ముస్లీం మహిళలు తమకు పంపిణీ చేస్తారని ఆశించారు. కాని ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు లబ్దిదారుల జాబితాను రద్దు చేసి కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన కుట్టు మిషన్లను తమ ప్రభుత్వం మంజూరు చేసినట్లుగా కొత్త అర్జీలను తీసుకుంటున్నారు. దీంతో తమకు కుట్టు మిషన్లు వస్తాయో, రావోనని లబ్దిదారులుగా ఉన్న ముస్లీం మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మైనార్టీ కార్పోరేషన్ అధికారి సర్వర్ పాషాను వివరణ కోరగా పాత లబ్దిదారుల జాబితాను రద్దు చేశామని అందరు మళ్లీ అర్జీ పెట్టుకోవాలని అంటున్నారని తెలిపారు. 405 కుట్టు మిషన్లకు గాను ఇప్పటికే ఆన్‌లైన్‌లో 8వందల అర్జీలు వచ్చినట్లు తెలిసిందన్నారు. రెడీ గా ఉన్న మిషన్లను వెంటనే గత సెలెక్ట్ చేసిన పేద లబ్ధిదారులకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు..**



**కోదాడ జులై 29 (నవభూమి ప్రతినిధి):**రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ఎస్వి ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. రేషన్ కార్డులు ద్వారా ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ముందుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్కు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, పిఎసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, నలజాల శ్రీనివాసరావు, మందలపు శేషు, పాలకి సురేష్, పత్తిపాక జనార్ధన్, రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పివిరావు మాల మహానాడు గొండ్రియాల గ్రామశాఖ అధ్యక్షుడు గా వెంకట్రామయ్య



**కోదాడ జులై 29 (నవభూమి ప్రతినిధి):** పివిరావు మాలమహానాడు అనంతగిరి మండలం గుండ్రియాల గ్రామశాఖ అధ్యక్షుడిగా కంకణాల వెంకటరామయ్య ను రాష్ట్ర అధ్యక్షులు సాలే రామారావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు నియోజకవర్గ అధ్యక్షులు గాదరి డానియల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన నియోజవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గ్రామ శాఖ, మండల అధ్యక్షులు ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పివి రావు మాల మహానాడు సంఘాలను పటిష్టం చేయాలని తెలిపారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రామకృష్ణ, చేపూరి కళ్యాణ్, పల్లె సైదులు, రాములు, చేపూరి గోపి, తదితరులు పాల్గొన్నారు.


## బాక్సింగ్‌లో బంగారు, వెండి పతకాలు సాధించిన ఎస్సీ గురుకుల విద్యార్థులు

**అభినందించిన ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు**



**మిర్యాలగూడ నవభూమి,, జులై 29:-** మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకులానికి చెందిన విద్యార్థులు బాక్సింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి బంగారు, వెండి పతకాలు సాధించారు. విద్యార్థులను మంగళవారం గురుకులం ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావత్ కృష్ణనాయక్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 25న షేక్ పేటలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో 10వ తరగతి విద్యార్థి పి.సాయి సిద్దార్థ 61-65 కేజీ ల విభాగం లో బంగారు పతకం సాధించగా, 49-52 కేజీల విభాగంలో డి.దేవా వెండి పతకం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించి గురుకులానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి మెరికల్లా తీర్చిదిద్దిన పిడి వి.ఆంజనేయులు, పిఈటి ఏకస్వామిలను అభినందించారు.

## రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం



**మిర్యాలగూడ నవభూమి జులై 29:-** ఈ నెల 28 రాత్రి సుమారు 8 గంటలకు ఒక గుర్తు తెలియని 50-55 సం.ల మధ్య వయసున్న మగ మనిషి మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతం లోని ఆర్పిఎఫ్ కొత్త బిల్డింగ్ కు ఉత్తరాన వాటర్ ట్యాంక్ తండాకు వెళ్ళే రోడ్డుకు 70 మీటర్ల దూరంలో ఖాళీ స్థలంలో చనిపోయి అతని శరీరం పై రంగు డ్రాయర్ మాత్రమే ధరించి ఉన్నాడని మిర్యాలగూడ రూరల్ పోలీసు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు. స్థానికుల సమాచారము ప్రకారం గుర్తుతెలియని మగ మనిషి గత వారం రోజుల నుండి మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిసరాలలో బిక్షాటన చేస్తూ తిరుగుచు%శీ%దేవాడని తెలిసినదనీ తెలిపారు, మగ వ్యక్తి ఇప్పటివరకు ఎవరు గుర్తించనందున, శవాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురి నందు భద్రపరచినట్లు తెలిపారు. రైల్వే పోలీస్ ఫోర్స్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, మృతుల గుర్తింపు గురించి, అన్నీ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## ఆగస్టు 8వరకు జిల్లాలో 10లక్షల గొర్రెలు,మేకలకు
# ఉచిత ముతివాపు వ్యాధి నిరోధక టీకాలు

- మిర్యాలగూడ మండలంలో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా అధికారి రమేశ్





**మిర్యాలగూడ నవభూమి జులై 29:-** నల్లగొండ జిల్లాలో సుమారు 10 లక్షల గొర్రెలు, మేకలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు నల్లగొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి.రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక పశు వైద్యశాలలో విలేఖరులతో మాట్లాడుతూ నేటి నుండి ఆగస్టు 8 వరకు టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీలి నాలుక వ్యాధి(మూతి వాపు రోగం) తొలుత తీవ్ర జ్వరంతో ప్రారంభమై నడవ లెని స్థితిలోకి గొర్రెలు, మేకలుంటాయని ఆయన తెలిపారు. జిల్లాలో ఎటీ మేజ్, టీహెచ్ఎంఎన్ గడ్డి విత్తనాలు గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై ఇస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. తొలుత మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో గల గొర్రెలు, మేకలకు ఉచిత నీలినాలుక వ్యాధి(మూతి వాపు రోగం) నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం ఆలగడప, చింతపల్లి, పచ్చారుగడ్డ, వెంకటాద్రిపాలెం, గూడూరు గ్రామాలలో గల 3,644 గొర్రెలు, మేకలకు టీకాలు వేశారు. కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, మండల పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, తుంగపాడు పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఓలు జానిపాష, కృష్ణ , ఎల్ ఎస్ ఏ లు నాగేందర్, రమ్య, నాగరాజు యాదవ్, శ్రీకాంత్, ఓఎస్ లు గోపాలమిత్రలు, మైత్రిలు ఆలగడప, పచ్చారుగడ్డ గొర్రెల పెంపక దారుల సంఘాల అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, చిర్ర మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు. మండలంలోనీ గొర్రెలు పెంపక దారులందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.


## నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారిగా 18 సంవత్సరాల తర్వాత
# జూలై నెలలోనే సాగునీటి విడుదల

















- నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం
- రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్థాం పూడిక తీస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి జులై 29:-** రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయమని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు. జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందూతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం, యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు నాగార్జునసాగర్ జలవిద్యుత్కేంద్రం ద్వారా గడచిన 4 రోజులుగా 30,000 క్యూసెక్కుల నీటిని పూర్తిస్థాయిలో 700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ డ్యాం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10,932 క్యూసెక్కుల నీరు వదిలారు. మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు ప్రాజక్ట్ అధికారులు తెలిపారు.అనంతరం మంత్రులు, అధికారులు నాగార్జునసాగర్ ఎడమ కాలువను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..వాటిని సంరక్షించాలి



**సిరిసిల్ల జిల్లా 29 నవభూమి బ్యూరో:**వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో.. పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు.ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ కోసం కృషి: కలెక్టర్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31న ఎస్సి గురుకులంలో ప్రవేశంకై స్పాట్ కౌన్సిలింగ్

**ప్రిన్సిపాల్ డాక్టర్ క్రిష్ణ నాయక్**



**మిర్యాలగూడ నవభూమి, జూలై 29:** మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈనెల 31న మిగిలిన సీట్ల కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావత్ కృష్ణనాయక్ విలేఖరులకు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో పరిమిత సీట్లు భర్తీ చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కౌన్సిలింగ్ కి విద్యార్థులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్,జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కోరారు. మధ్యాహ్నం 2 గంటల నుండి మెరిట్ ప్రాతిపదికన పరిమిత ఖాళీలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిపిఎస్ విధాన రద్దుపై ప్రభుత్వ హామీ అమలు ఎప్పుడు?: టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాస్టి రమేష్






**మహబూబాబాద్ టౌన్ జూలై 29, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఇనుగుర్తి మండల శాఖ కార్యకర్తల సమావేశము స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు సుక్క ఉప్పలయ్య అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగ ఉపాధ్యాయులకు మరణ శాసనముగా మారినదని ఉద్యోగి మరణిస్తే తప్ప వారి కుటుంబానికి పెన్షన్ గ్రాట్యుటీ లభించే పరిస్థితి లేదని ఇలాంటి విధానము సహితుకం కాదని ప్రస్తుతం పరిపాలిస్తున్న ప్రభుత్వము తన ఎన్నికల హామీలో భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి ఇంతవరకు ఆ విషయంపై మాట్లాడకపోవడం దురదృష్టకరం అన్నారు సిపిఎస్ రద్దు విధాన విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది మీ పరిధిలో ఉంది మా పరిధిలో కాదని ఒకరి మీద ఒకరు ఆరోపణ చేసుకుంటూ తత్సారం చేస్తున్నారని ఈ విధానము ఉద్యోగ ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వము పిఎఫ్ ఆర్డీఏ చట్టాన్ని(పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ యాక్ట్ సెప్టెంబర్ 19 ,2013 )రద్దు చేయకుండా సిపిఎస్ విధానానికి బదులు యుపిఎస్(యూనిఫైడ్ పెన్షన్ స్కీం) విధానం అని కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకురావడం విడ్డూరంగా ఉంది అన్నారు. సిపిఎస్ మరియు యుపిఎస్ విధానము ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కు ప్రత్యామ్నాయం కాదని అందుకే వాటి స్థానంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ మండల అధ్యక్షులు ఉప్పలయ్య ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నకు బై చెప్పడానికి వచ్చి...లోకానికి బై చెప్పిన చిన్నారి



**లిమహదేవపూర్, జులై 29, నవభూమి:** అన్నయ్యను స్కూల్ బస్సు ఎక్కించి బాయ్ చెప్పడానికి వచ్చిన చిన్నారి అదే బస్సు కిందపడి లోకం విడిచి వెళ్లిపోయిన ఘటన మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అంబటిపల్లి గ్రామానికి చెందిన సింగనేని మల్లేష్ భాగ్య దంపతుల కుమారుడు సూరారంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. యధావిధిగా స్కూల్ వెళ్లడానికి బస్సులో ఎక్కించే క్రమంలో తల్లి మరియు తల్లి వెంట చిన్నారి శ్రీహర్షిణి బస్సు దగ్గరికి వచ్చింది. ప్రమాదవశాత్తు అదే బస్సు వెనుక టైర్ కింద పడి తల చితికిపోయి చిన్నారి శ్రీ హర్షిణి(3) అక్కడికక్కడే మృతి చెందింది. చిన్నారి మృతి చెందడంతో అంబట్ పల్లిలో విషాదం అలుముకుంది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తంగడపల్లి గ్రామంలో ఘనంగా నాగుల చవితి



**చేవెళ్ల, జూలై 29, నవభూమి** :రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రావణమాసం శుద్ధ చవితి పంచమి తిధులను పురస్కరించుకొని తంగడపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలు భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఆలయంలో కొలువై ఉన్న నాగేంద్రుడిని పుట్టలో పాలు పోసి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్నదని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చిన్నలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
బుధవారం
30। జులై,2025

# సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్య పరిరక్షణకై జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర విజయవంతం



**మిర్యాలగూడ నవభూమి జూలై 29:-** ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర పోస్టర్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 30 నుండి ఆగస్టు 6 వరకు జరిగే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, సంక్షేమ హాస్టల్లో సంరక్షణకై సంఘర్షణ సైకిల్ యాత్ర విజయవంతం చేయాలని కోరారు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో రాకముందు సంక్షేమ రంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని వాగ్దానం ఇచ్చి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. నిద్రపోయిన ప్రభుత్వాన్ని లేపడానికి జిల్లా వ్యాప్తంగా యాత్ర జరుగుతుందన్నారు యాత్ర నల్లగొండలో ప్రారంభమై ఆగస్టు 6న మిర్యాలగూడలో ముగింపు సభ ఏర్పాటు చేస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా విద్యారంగం సమస్యలను అధ్యయనం చేసి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరుబాటను సాగిస్తుందన్నారు. జిల్లాలో ఉన్న సొంత భవనాలు లేని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగే సైకిల్ యాత్ర 33 మండలాలు ఆరు నియోజకవర్గాలు యాత్ర కొనసాగిస్తుందన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సుమాన్, డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్, నాయకులు అజయ్, తరుణ్, కల్యాణ్, కవిత, ప్రసన్న, నాగపుష్ప పాల్గొన్నారు

## ఆగస్ట్ 1న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ధర్నాను విజయవంతం చేయండి

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**




**మహబూబాబాద్ టౌన్ జూలై 29, నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఆగస్ట్ 1 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, బలాష్టి రమేష్ , తునికి దేవేందర్ రాజు లు ఉపాధ్యాయులను కోరారు. మహబూబాబాద్ లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామనీ అన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు , బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హత లేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు , ఉపాధ్యాయుల , పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని కోరారు. వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ ల జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, యూఎస్ పీసీ జిల్లా, మండల నాయకులు పి మంజుల, జి సంజీవ, ఉపేందర్, భిక్షపతి, ఎస్ రామలింగారెడ్డి, కె రాజశేఖర్, నరసింహ స్వామి , కె వెంకటేశ్వర్లు, సురేష్, భీముడు, శ్రీనివాస్ , నాగరాజు , శ్రీనివాస్ , కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి అరటి పండ్లతో అలంకరణ



**కాటారం,29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాటారం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాస మంగళవారం సందర్భంగా భక్తాంజనేయ స్వామి వారికి మరియు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, అభిషేకాలు,పంచ అమృత అభిషేకం,వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు. కాటారం గ్రామానికి చెందిన సుంకరి చంద్రకళ - సత్యనారాయణ దంపతుల సహాయ సహకారాల తో శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని 1008 అరటి పండ్లతో చూడ ముచ్చటగా అలంకరణ చేశారు. కాటారం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో శ్రావణ మాసం సందర్భంగా నెల రోజులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని,శ్రావణ మాసం నెల రోజులు గోత్ర నామాలతో పూజలు చేయించు కోవాలని అను కున్న వారు 516/- రూపాయలు చెల్లించి,ఆలయ ప్రధాన పూజారి నిఖిల్ శర్మ గారిని సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలియజేసారు.శ్రావణ మాసం నెల రోజులు స్వామి వారికి రుద్రాభిషేకం,ఆంజనేయ స్వామికి ఆకు పూజలు,ప్రతి మంగళవారం విశేష మైన అలంకరణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## నానో యూరియా,డిఏపి వాడకంపై రైతులకు అవగాహన

**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామం లోని రైతు వేదికలో మంగళవారం రోజున రైతులకు నానో యూరియా, నానో డిఏపి వాడకం పై అవగాహన కల్పించారు. నానో ఎరువులు వాడడం వలన పోషకాల లభ్యత, శోషణను పెంచడం ద్వారా పంట దిగుబడిని గణ నీయంగా పెంచుతుందని,అవసరమైన పోషకాల ను సమర్థవంతంగా అందించడం వల్ల మెరుగైన మొక్కల పెరుగుదలకు తోడ్పడుతుందన్నారు. ఇది ఆరోగ్యకరమైన పంటలకు,ఉత్పాదకతను పెంచుతుందని,నానో ఎరువులు వల్ల మొక్కలు మరింత సమర్థవంతంగా గ్రహించ బడుతాయని, తగ్గిన పర్యావరణ ప్రభావం చూపిస్తుందని,నేల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని,నానో యూరియా వాడడం వలన రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని,నానో ఎరువులు వాడడం చాలా సులభతరమని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,మహాదేవపూర్ వ్యవసాయ సంచాలకులు,మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు

◆ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి జూలై 29:-** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోనిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండేవని, రెండు కోట్ల 80 లక్షల మంది సభ్యులు ఉండేవారని, ఆ సంఖ్య ఇప్పుడు 97 లక్షలకు పెరిగిందని, మూడు కోట్ల 15 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. సమాజంలో ఎక్కువ శాతం మంది పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే కొత్తగా 10800 రేషన్ కార్డు ఇస్తున్నామని, 52,000 మందికి కొత్తగా లబ్ధిదారులను చేర్చడం జరిగిందని తెలిపారు. అర్హులైనవారందరికి రేషన్ కార్డులు ఇచ్చే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గత 3 సార్లు గరిష్ట స్థాయికి నీరు చేరడం అదృష్టం అని అన్నారు. వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ సమన్వయంతో గత యాసంగి, వానకాలం కలిపి రెండు కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించడం జరిగిందని, భారత దేశంలో ఇప్పటివరకు ఇంత పంట పండలేదన్నారు. పంట పండించడమే కాకుండా ప్రతి గింజ కొంటున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో నాగార్జున్ సాగర్ ప్రాజెక్టు గొప్పదనాన్ని మర్చిపోలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయలేదని అన్నారు. నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల 65398 రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా 62155 ఇచ్చామని, నాగార్జునసాగర్ నియోజక వర్గంలో కొత్తగా 10747 కార్డులు ఇవ్వడం సంతోషమని, రేషన్ కార్డుల వల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత పవర్, అలాగే రైతు రుణమాఫీ, రైతుభరోసా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. గడచిన 18 ఏళ్లలో మొదటిసారిగా జూలై నెలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి అన్ని గేట్లు తెరవడం చారిత్రాత్మకమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పెద్దవూర మండలంలోని 1200 కొత్త కార్డులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. రేషన్ కార్డు స్కాలర్షిప్స్, పాఠశాలలు, ఆరోగ్య విషయాలకు లబ్ధి పొందేందుకు ప్రయోజనం చేకూరుస్తుందని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, చనిపోయిన వారి పేర్లు తొలగించడం, కొత్తవారిని ఎక్కించడంలో ప్రజలు సహకరించాలని, త్రిపురారం, పెద్దవూర మండలాలలో ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తుల సమర్పణలో తప్పిపోయిన గ్రామాల్లో త్వరలోనే సరి చేస్తామని, ధాన్యం కొనుగోలులో పెద్దపురం మండల పిఎసిఎస్ జిల్లాలోని మూడవ అతిపెద్ద కేంద్రంగా నిలిచిందని, సన్న బియ్యంలో సైతం పెద్దవూర రెండవ స్థానంలో ఉందని, రేషన్ కార్డు రాని వారికి వారంలో ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ మాట్లాడారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సత్యం, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ వ్యతిరేకం

◆ ప్రజాసమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయి ఉద్యమాలు
◆ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు
◆ టి. స్కైలాబ్ బాబు



**సిరిసిల్ల జులై 29 నవభూమి బ్యూరో :** 42 శాతం బీసీ బిల్లుకు బిజెపి మోకాలు అడ్డుతుందని బీసీ ప్రధానమంత్రి అని ప్రగల్భాలు పలికే బిజెపి ఎందుకు పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం లేదని ,సిరిసిల్లలో లక్షలాదిమంది కార్మికులకు ఉచిత వైద్యం అందించే ఈఎస్ఐ హాస్పిటల్ కు మోక్షం ఎప్పుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ బదులు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం సిరిసిల్ల బివై నగర్ అమృత్ లాల్ శుక్ల భవన్ లో సిపిఎం రాజన్న జిల్లా స్థాయి విస్తృత సమావేశం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్లకు పదేపదే విచ్చేస్తున్నారని కానీ లక్షలాదిమంది కార్మికులకు వైద్యాన్ని అందించగలిగిన ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణ పనులు ఎప్పుడు చేపడతారో ఆయన సిరిసిల్ల ప్రజలకు జవాబు చెప్పడం లేదని విద్వేషాలు రెచ్చగొట్టి ప్రసంగాలే కానీ జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరపై శ్రద్ధ లేదన్నారు బిసి బిల్లు విషయంలో బిజెపి బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా వ్యవహరిస్తుందని, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు జిల్లాలో రైతాంగానికి యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విద్వేషకు మాటలతో సమస్య పరిష్కారం చేయకుండా యూరియా కొరత తీర్చకుండా యూరియా సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు. సిరిసిల్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరతను సృష్టించి లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారని విమర్శించారు జిల్లాలో 16 ముంపు గ్రామాల ప్రజలు కలిసి మౌలిక సమస్యలు పరిష్కారం కాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకానికి మోక్షం ఎప్పుడని ఆయన ప్రశ్నించారు .జిల్లాలో 8800ఇందిర ఇండ్లు మంజూరి చేశారని అందులో 5000 ఇండ్లు నిర్మాణంలో కొనసాగుతున్నాయని వాటికి నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారుతున్నాయని ఎంపిక చేసిన లబ్ధిదారులకు తక్షణమే ఆ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి ప్రవేశింపజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వేలు యాత్రలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల కోడం రమణ. మల్లారపు అరుణ్ కుమార్. జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య ఎర్రవల్లి నాగరాజు సూరం పద్మ మల్లారపు ప్రశాంత్ గురజాల శ్రీధర్ శ్రీరాముల రమేష్ చంద్ర వివిధ ప్రజాసంఘాల జిల్లా నాయకులు గాంతుల మహేష్ నక్క దేవదాస్ గుండేటి కళ్యాణ్ రామంచ అశోక్ చిలుక బాబు పోచమల్లు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో

# ఉచిత డైరీల పంపిణీ

◆ లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు ఎల్ ఎన్.చారగొండ్ల ప్రసాద్

**పాలకుర్తి నవభూమి జూలై 29:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు ఎల్ ఎన్. చారగొండ్ల ప్రసాద్ సౌజన్యంతో,
సుమారుగా 300 మంది విద్యార్థులకు సోమవారం ఉచిత డైరీలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం లో విద్యార్థులలో విద్యా పట్ల ఉత్తేజాన్ని కలిగించడమే కాకుండా, వారిలో లక్ష్యసాధన దిశగా ఒక నూతన ఆరంభంగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. చంద్రశేఖర్ ఆర్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ:విజయం అనేది కేవలం చదువు నేర్చుకోవడం వల్ల కాదు,ఆత్మవిశ్వాసం, సరైన దృక్పథం, జీవితాన్ని మారుస్తూ ముందుకు నడిపించే నైపుణ్యాలు బలమైన విజ్ఞానం వలన సాధ్యమవుతుంది అని అన్నారు. అలాగే ఉపాధ్యాయులను ఉద్దేశించి,ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసే మార్గదర్శకులు. ప్రతి పిల్లవాడిలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి, ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుడి పాత్ర అపూర్వమైనది అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ప్రెసిడెంట్ ఎల్ ఎన్.చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ.. 1988-89 లో నేను ఈ స్కూల్లో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థిని. ఈ రోజు ఇదే పాఠశాల ప్రాంగణంలో ఈ స్థాయిలో సేవచేసే అవకాశం కలగడం నాకు ఎంతో గర్వకారణం. భవిష్యత్తులో ఈ స్కూల్ అభివృద్ధికి లయన్స్ క్లబ్ తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఆశయాలు నింపింది. భవిష్యత్తు పై అవగాహన పెరిగేలా, జీవితాన్ని లక్ష్యబద్ధంగా తీర్చిదిద్దుకునేలా ఒక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జెడ్పిఎస్ఎచ్ స్కూల్ పాలకుర్తి ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, క్లబ్ సెక్రటరీ దేవసాని కృపాకర్, ట్రెజరర్ పబ్బా సంతోష్, రీజన్ చైర్మన్ చంద్రగిరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ షీలా చంద్రశేఖర్, జైపాల్ రావు, ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ బుచ్చిరెడ్డి , బజ్జూరి వేణుగోపాల్, రాపాక రమేష్, నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, అబ్బాస్ అలీ, పన్నీరు సారంగపాణి, జోడి యాకన్న, చిదురాల మహేందర్, రాపాక రఘు, తమ్మి రాంబాబు, ఉదయ్, శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సీపీఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయండి

**మహా సభలకు సంబంధించిన కరపత్రం విడుదల**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకి రామస్వామి**



**చేవెళ్ల, జూలై 29,నవభూమి:** భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయాలని చేవెళ్లలోని భూ పోరాట కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన మహాసభల కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు కే రామస్వామి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2న మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్ లో సిపిఐ జిల్లా 17 వ మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులుకూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభలో రంగారెడ్డి జిల్లాలో అన్ని గ్రామాల పార్టీ గ్రామ శాఖల నిర్మాణం చేపట్టడానికి భవిష్యత్తు కార్యాచరణ అదేవిధంగా ప్రజాసంఘాలను బలోపేతం చేయడానికి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల పట్టాల కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్మం, డల కౌన్సిల్ సభ్యురాలు లలిత, నరసయ్య, పెంటయ్య, శ్రీకాంత్వెం, కటమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 31న"బుద్ధుడితో నా ప్రయాణం" నాటక ప్రదర్శన




**చేవెళ్ల, జూలై 29, నవభూమి :** బుద్ధుడితో నా ప్రయాణం" అనే నాటక ఉచిత ప్రదర్శన ఈ నెల 31న అజీజ్ నగర్, చిలుకూరు బాలాజీ టెంపుల్ రోడ్డులోని పి.వి కన్వెన్షన్ ,నిర్వహించడం జరుగుతుందని, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్ నాగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో కొత్త టెక్నాలజీ తో చాలా అద్భుతంగా నిర్మాణం చేసిన కె.కె రాజా ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సమర్పణలో ఈ నాటక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, బుద్ధుని జ్ఞానోదయం, ధ్యానం, శాంతి సందేశం వంటి అంశాలను కళ్ళకు కట్టినట్లుగా, నాటకంలోని సంభాషణలు, పాటలు, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని అన్నారు. కళాకారుల అద్భుత నటనకు, నాటకంలోని భావోద్వేగ దృశ్యాలకు ప్రేక్షకులు ముగ్దులవుతారని మన ప్రాంతంలో ఇలాంటి మంచి కార్యక్రమానికి టుంబసభ్యులతో , మిత్రలతో కలసి రావాలని కోరారు. ఈ ప్రదర్శనకు ప్రవేశా రుసుము ఏమి లేదని, ఇది ఉచిత ప్రదర్శన అని తెలిపారు.

## 31న ఇంటర్మీడియట్ మిగిలిన సీట్లకై స్పాట్ అడ్మిషన్లు,, ప్రిన్సిపాల్ డాక్టర్. పి. సాయిరెడ్డి




**వీపనగండ్ల జులై 30 నవభూమి:** కొత్తకోట లో వీపనగండ్ల మండలానికి సంబంధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలోని యం.పి.సి/ బై.పి.సి. గ్రూప్ లలో మిగిలిన సీట్ల భర్తీకై ఈ నెల 31వ తేదీన కళాశాల లో స్పాట్ అడ్మిషన్లు ఉదయం 9 .గం ల. నుండి సాయంకాలం 5 గం.ల వరకు నిర్వహించబడునని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. సాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి విద్యార్థి యస్.యస్.సి. ఉత్తీర్ణులైన ఎస్సీ / ఎస్టి /బీసీ/మైనారిటీ విద్యార్థులు ఒరిజినల్ టీసీ,మెమ్మో, బోనఫైడ్ , క్యాస్ట్,లోకల్ , అదారకార్డ్ ,4 ఫొటోస్ తో సహ రెండు సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని అన్నారు. ఈ అవకాశము అవకాశం ఉన్న ప్రతి విద్యార్థి వినియోగించు కోవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

## పులుల ప్రాముఖ్యత,ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన



**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులు విద్యార్థులకు అడవిలో పులుల ప్రాముఖ్యత,వాటి యొక్క ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కలు జామ,అల్ల నేరేడు మొక్కలు విద్యార్థులతో కలిసి నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు,విద్యార్థులు,అటవీ శాఖ అధికారులు కాటారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎచ్.సురేందర్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లు జె.శ్రీనివాస్,పి.చంద్రశేఖర్,బీట్ ఆఫీసర్ లు మొయినుద్దీన్,రాజేందర్,అశోక్,సంజీవ్,రాజ్ కుమార్,బేస్ క్యాంప్ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే పార్టీ



**సిరిసిల్ల జులై 29 నవభూమి బ్యూరో :** సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రికల సమావేశంలో మాట్లాడుతూ..బి ఆర్ ఎస్ పార్టీ ఒక్క హామీ నిలబెట్టిందా చర్చకు సిద్ధమా... మీరు ఎక్కడ చర్చ పెడితే అక్కడికి వస్తామన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వహయాంలో దళితుల కు 3ఎకరాల భూమి ఇస్తా అంటిరి ఇచ్చినరా ఇంటికి ఒక ఉద్యోగం అంటిరి ఇచ్చినరా ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా ఇయాల చీటికిమాటికీ ప్రెస్ మీట్ పెడుతున్నారు సిరిసిల్ల వాగుల ఎంత మంది పిల్లలు చనిపోయారు ఎవరి వలన మీ బి ఆర్ ఎస్ వలన అన్నారు,బి ఆర్ ఎస్ ప్రభుత్వహయాంలో ఇసుక ను జేసిబి లతో తోడి పిల్లల చావుకు కారణం అయ్యారని 7 లక్షల కోట్లు అప్పు మిగిల్చి పోయారని బతుకమ్మ చీరలు అని బతుకులు నాశనం చేశారన్నారు దోసుకుతూ తిన్న దొంగలు అని ఘాటుగా విమర్శించారు.ఎన్ని చెప్పిన బి ఆర్ ఎస్ వాళ్ళు మారుత లేరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 18నెలలు అవుతుంది ఈ 18నెలల్లో చేసిన అభివృద్ధి రాసుకొండని చెప్పుకోచ్చారు అర్హులైన ప్రతి పేద వారికి రేషన్ కార్డుల పంపిణీ..ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వన్నీ ఇస్తూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు కట్టుకుంటూ ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు ఇలా ఎన్ని చెప్పిన బి ఆర్ ఎస్ వాళ్ళకు కనపడ్తలేదు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు. గోనె ఎల్లప్ప. కత్తెర దేవదాస్. కల్లూరి చందన. నల్ల శ్రావణ్. గడ్డం కిరణ్. నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్. కుడిక్యాల రవి. వేముల రవి. గుండ్లపల్లి గౌతమ్. భీమవరం శ్రీనివాస్. వంతడుపుల రాము. చేన్నమనేని కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయండి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్, యూత్ నాయకుల డిమాండ్**



**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మంగళవారం రోజున కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీ వాసులు మాట్లాడుతూ... రాజకీయం నాయకులు ఎస్సీలను అవసరానికి మాత్రమే వాడుకుంటున్నారని, ఇప్పటికీ ఎన్నోసార్లు అధికార్లకు చెప్పిన ఎవరూ పట్టించు కోవడం లేదని,ఎలక్షన్ లు వస్తేనే మా ఎస్సీల ఓట్ల కోసం మా కాలనీకి వస్తున్నారని, మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించు కుంటున్నారని తర్వాత మా వైపు కూడా ఏ నాయకుడు గాని,అధికారులు గాని వచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న వీధి దీపాలు అమర్చ లేదని,వర్షాల కారణంగా పాములు,విష పురుగులు ఇంట్లోకి వస్తున్నాయని, సాయంత్రం అయిందంటే అంతా చీకటి మయం అవుతుందని పేర్కొన్నారు.కావున ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎలక్షన్ లో మా సమస్యలు పరిష్కరించిన వారికి మాత్రమే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని,ఎవరైతే మా ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులు చేస్తారో వాళ్లకే మా మద్దతు ఉంటుందని ఎస్సీ కాలనీ వాసులు వారి ఆవేదన ను వ్యక్తం చేశారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

**మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మేల్యే, కడియం.శ్రీహరి**



**జనగామ నవభూమి ప్రతినిధి జులై(29)** పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి అని మాజీఉపముఖ్యమంత్రి స్టేషన్ఘనపూర్ ఎమ్మేల్యే,కడియం శ్రీహరి కొనియాడారు.ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రుషగాని రాజేశ్వర్రావుకు 2లక్షల 50వేల రూపాయలతో పాటు వేలేరు మండల కేంద్రానికి చెందిన నోముల ప్రతాప్కు 2లక్షల 50వేల రూపాయలను మొత్తం 5లక్షలరూపాయలవిలువ కల్గిన ఎల్ఓసీలను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మేల్యే.చేతుల మీదుగా అందజేసారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం దృషికి రావడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రిసహాయనిధిద్వారా ఎల్వోసిలను అందించడం జరిగిందనీ ఎమ్మేల్యే తెలిపారు.ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధిని అందజేసినందుకు లబ్ధి దారులు ఎమ్మేల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ప్రభుత్వంబడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించనివ్యాధులకు,ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారావైద్యచికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా రాష్ట్రవ్యాప్తంగాఎందరోనిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై కాంగ్రేస్ అగ్రనేతలకు మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్**

**పాలకుర్తి నవభూమి జూలై 29:** హైద్రాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో జరిగిన కీలక సమీక్ష సమావేశంలో టిపీసీసీ చీఫ్,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా,ఈ సమీక్ష సమావేశాన్ని ముఖ్యంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తాజా రాజకీయ పరిణామాలపై,పార్టీ బలోపేతంపై చర్చించేందుకు ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.పార్లమెంట్ స్థాయిలో పార్టీలో సక్రమ సమన్వయం,బూత్ స్థాయి వరకు పార్టీని శక్తివంతం చేసే అంశాలపై మీనాక్షి నటరాజన్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.పార్టీని ప్రజల మధ్య మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలతో కలిసి మంగళవారం పాల్గొన్నారు.సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో పార్టీ పరిస్థితులు,పటిష్ఠీకరణ చర్యలు,బూత్ కమిటీల వ్యవస్థ,యువజన, మహిళా నాయకుల చురుకుదనం వంటి అంశాలపై సమగ్ర అవగాహనతో చర్చలు నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



### లింగాల మండలంలో

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- పీహెచ్సి,హై స్కూల్, అంగన్వాడీ ఇందిరమ్మఇళ్ల నిర్మాణా పరిశీల
- ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రథమ ధ్యేయంతో వైద్యమందించాలి
- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో మరింత అప్రమత్తం అవసరం









**జనగామ నవభూమి ప్రతినిధి జులై(29)** జిల్లాలోని పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం ఆకస్మిక%శీ%గావర్యటినర్తాతనిఖీలతో పరిశీలించారు.ప్రజలఆరోగ్యాలను పరిరక్షించి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యాధికారుల మీద ఉందని కలెక్టర్ అన్నారు.ముందుగా పీహెచ్సీని సందర్శించి ఓపి, అటెండెన్స్ తదితర రిజిస్టర్లను క పరిశీలించి.సీజనల్వ్యాధులమీద కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాపిడ్ ఫీవర్ సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు సీజనల్ వ్యాధుల విషయంలో చిన్న పిల్లలపై మరింత అలర్ట్ గా ఉండాలన్నారు.ప్రతీ ఓపి పెషేంట్కి ముందస్తుగా పరీక్షలు తప్పకుండ చేయాలన్నారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య పరీక్షలు జరగలన్నారు.ఫీవర్ సర్వే గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసు కుంటూ టీ హబ్ కి వెళ్లే ప్రతి శాంపుల్కి సంబంధించిన రికార్డు మైంటైన్ చేయాలని సూచించారు టీబి ముక్త్ భారత్ అభియాన్ గురించి అడిగి తెలుసుకోనిఎక్సరే పరీక్షలు నిర్వహించాలన్నారు. డెలివరీస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అయ్యే విధంగా చూడాలని, అలాగే సాధారణ ప్రసవాలు పెంచాలని అక్కడ సిబ్బందికి సూచించారు. క్లిష్ట తరమైన డెలివరీలను ఏంసిహెచ్ సెంటర్కి రిఫర్ చేయాలన్నారు.హెల్త్ సూపర్వైజర్ లి%శీ%గాల ఘన్పూర్ గైర్హాజరును, తీవ్రంగా పరిగణించి అట్టి ఉద్యోగికి శోకాజ్ నోటీసు ఇవ్వాలని డిఏంహెచ్ ను ఆదేశించారు. రోగులతో పాటు ఆరోగ్య%శీ% కూడా కాపాడుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు అలాగే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అనంతరం జీడికల్ హైస్కూల్ని సందర్శించి,టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి పదవతరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, సిలబస్ ఎలా అవుతున్నాయని? ఎక్కడి వరకు వచ్చిందని? విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.బాగా చదవాలని.అన్ని సబ్జెక్ట్ ల మీద పట్టును సాధించాలన్నారు.సమయానికి పడుకొని ఉదయం త్వరగా లేచి ఇబ్బందిగా ఉన్న సబ్జెక్టను ప్రాక్టీస్ చేయాలన్నారు మధ్యాహ్నంభోజనంఎలాఉందని. మెనూ ప్రకారం వండుతున్నారా? లేదా?అని అడిగి మంచిగా తినాలన్నారు.ఆరోగ్యంగానే ఉండాలని సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలను తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.జ్వరం లక్షణాలు ఏమైనా ముందుగా తెలిస్తే వెంటనే పీహెచ్సీకి వెళ్లాలని తగువైద్యం చేపించుకోవాలన్నారు ప్రతిరోజు పాఠశాలకు రావాలని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడ దన్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులతో కాసేపు కలెక్టర్ ముచ్చటించారు ఈరోజున ఏమేమి పెట్టారని, అందరూతిన్నారా?అనిఅడిగివారి సామర్థ్యలను పరిశీలించారు అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు.గ్రామ శివారులోని పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్లు టంగ్ ( నీలి నాలిక వ్యాక్సినేషన్ )వ్యాక్సినేషన్ కార్య క్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు పదిరోజుల పాటు సాగే ఈకార్య క్రమంలో1,68,700 గొర్రెలకు టీకా వేయనున్నట్లు తెలిపారు.షీప్ సొసైటీకి కావలిసిన కనీస అవసరాలను తీరుస్తామన్నారు చివరగా జనగాంలోని కలెక్టరేట్ గేట్ ముందు నిర్వహిస్తున్న ఆగ్రోస్ 3 ఫర్టిలైజర్ షాప్ను సందర్శించి స్టాక్,అమ్మకాల రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఎంత యూరియా నిల్వలుఉన్నాయని?.ఇప్పటి వరకు ఎంత అమ్మారని షాప్ యాజమనిని కలెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు. యూరియా అమ్మకం వివరాలు పక్కగా ఉండాలనీ రైతు ఫోన్నెంబర్తో సహా అంతసమాచారం ఉండాలన్నారు ఈకార్యక్రమంలో వైద్య అధికారి మల్లికార్జున రావు,విద్యా అధికారి బోజన్న,పశు వైద్య అధికారి తదితరులు పాల్గొన్నారు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వనమహోత్సవంలో పాల్గొని మొక్కలను నాటించాలి
- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్
- జిల్లా అదనపు(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్







**జనగామ నవభూమి ప్రతినిధిజులై(29)** అధికారులు అప్రమత్తంగా ఉండాలని,సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ దేవరుప్పులమండలంలో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలను తనిఖీ చేసివనమహోత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా కేజీబీవీ స్కూల్ని సందర్శించివంటశాలను పరిశు భ్రతను పరిశీలించారు.ఫుడ్ కమిటీ విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడుతూ,మెనూ పాటిస్తున్నారా?భోజనంనాణ్యత ఉన్నదా? విద్యార్థినిలు అందరూ హాజరవుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్లలో సిబ్బందిహాజరును పరిశీలించారు విద్యార్థులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.విద్యార్థినిల గదులను పరిశీలిస్తూ సమస్యలను గ్రహించి అదనపు గదుల నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. భవనాన్ని పరిశీలిస్తూ,ఇంజనీరింగ్ అధికారులను మరమ్మత్తులు చేపట్టాలనిఆదేశించారు.అనంతరం ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లను పరిశీలిస్తూసిబ్బంది అందు బాటులోఉండాలనిఓపిసమోదుపై దృష్టి పెట్టాలన్నారు.వార్డులను పరిశీలిస్తూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.స్టోర్ రూమ్ను పరిశీలించి మందులస్టాక్వివరాలు అడిగితెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన పరచాలన్నారు.అధికారులతో చేయూత పెన్షన్స్, వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు.అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఉద్యాన శాఖఅధికారి బి.శ్రీధర్రావు, కెజిబివి ప్రత్యేక అధికారి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, ఎంపీడిఓ,పిహెచ్.సి డాక్టర్లు, వైద్య సిబ్బంది,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారుల తనిఖీలు

- ఎరువుల దుకాణాల ఎదుట స్టాక్ బోర్డు,ధరల పట్టిక ఏర్పాటు చేయాలి
- భూపాలపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామంలో గల ఎరువుల దుకాణాల లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రేగుల గూడెం లోని డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్ 2 (డిసిఎంఎస్) మరియు అరవింద కృప ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాల లోని స్టాక్ రిజిస్టర్ లను,స్టాక్ బోర్డులను పరిశీలించి,గోదాం లలో స్టాక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులను విక్రయించాలని,లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హెచ్చరించాడు.ఎరువుల దుకాణాల ఎదుట తప్పని సరిగా స్టాక్ బోర్డును,ధరల పట్టికను వినియోగ దారులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని అన్నారు.విత్తనాలు,ఎరువుల నాణ్యత లో రాజీ పడరాదని,నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంఆర్పి కంటే అధిక ధరలకు విక్రయించరాదని అన్నారు.ఈ తనిఖీల్లో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు,కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.





## మాఫియా మయం... ఇసుక మాయం...!

**అధికార నాయకుల అండ దండలతో ఇసుక స్మగ్లింగ్**

**మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు**

**బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్**





**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సొంత మండల మైన కాటారంలో ఇసుక మాఫియా రాజ్య మేలు తున్నదని కాటారం బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆరోపించాడు. మంగళవారం రోజున కాటారం మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక డంపులు ఉన్నాయనే సమాచారంతో అక్కడికి వెళ్లి మీడియా ముఖంగా మాట్లాడారు.కాటారం మండలంలోని విలాసాగర్ మానేరు సాక్షిగా యథేచ్ఛగా ఇసుక దందా కొనసాగు తుందని దీనికి నిలువెత్తు సాక్ష్యాలె ఈ ఇసుక డంపులని పేర్కొన్నారు.అర్ధరాత్రి సమయం లో ట్రాక్టర్ల ద్వారా డంపులు కొట్టి వరంగల్, హైదరాబాద్ లాంటి పట్టణాలకు లారీ ల ద్వారా జీరో ఇసుకను తరలించి అమ్ము కుంటున్నారని తెలిపారు.ఈ ఇసుక దందా వ్యవహారం అధికార పార్టీ నాయకుల అండదండలతోనే నడుస్తున్నదని త్వరలోనే అన్ని ఆధారాలతో నిరూపిస్తామని స్పష్టం చేశారు.ఇంతలా బహిరంగంగా ఇసుక డంపులు దర్శనమిస్తున్న సంబంధిత అధికారులు పట్టించు కోక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.దీన్ని బట్టి చూస్తే సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జరుగుతున్నట్లు గా అర్థ మవుతున్నదని రామిళ్ల కిరణ్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ఉప్పు సంతోష్,మానేం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల**



**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీలో గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం రోజున పారిశుధ్య పనులు చేస్తుండగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా నియామకం అయిన పంతకాని తిరుమల సమ్మయ్య పర్యవేక్షించారు అనంతరం మహిళా కార్మికులతో మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలలో పూడిక తీసిన వెంటనే అవసరం ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని,ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించే సమయంలో విష పురుగులు ఉండే అవకాశం ఉంటుందని కావున జాగ్రత్తగా తొలగించాలని,నీటి మురుగు గుంటలు ఉన్నట్లయితే మట్టితో పూడ్చాలని,రహదారులపై చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బండం బాపురెడ్డి,ఆత్మకూరి కుమార్ యాదవ్,పెద్దపల్లి మహేష్,పెనుగొండ బాపు,గంట దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్ రెడ్డికి ఎర్రబెల్లి పరామర్శ

**బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి నవభూమి జూలై 29:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కడుదుల కరుణాకర్ రెడ్డి మృత్యుమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించిగా,బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి దశదిన కర్మకు మంగళవారం హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,మనో ధైర్యాన్ని కల్పిచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి,బొబ్బలా అశోక్ రెడ్డి,మండల బీఆర్ఎస్ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ రవాణాపై,గంజాయి కేసులలో నిందితులుగా ఉన్నవారిపై పటిష్ట నిఘా



**సిరిసిల్ల జిల్లా 29 నవభూమి బ్యూరో:**గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రోత్సాహకాలు,ప్రసంశ పత్రాలు.జిల్లాలో ఆరు నెలల వ్యవధిలో 37 కేసులలో 95 మంది అరెస్ట్,3.500 గ్రాముల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్.,.జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,గంజాయి కేసుల్లో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా కఠినతరం చేసి గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు,ప్రసంశ పత్రాలు అందించి అభినందించిన జిల్లా ఎస్పీ.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.....జిల్లాలో గంజాయి నిర్ములనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్ములనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని,గంజాయి కొన్న,సేవించిన,రవాణా చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ అక్రమ గంజాయి రవాణాపై,గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్న వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారన్నారు.,గడిచిన ఆరు నెలల్లో జిల్లాలో 37 కేసులలో 95 మందిని అరెస్ట్ చేసి 3.500 గ్రాముల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణపై పరీక్షలు చట్ట రీత్యా నేరం




**జనగామ నవభూమి ప్రతినిధిజులై(29)** గర్భస్థ పిండ లింగ నిర్ధారణపై పరీక్షలు చట్టనిత్యా నేరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హెచ్చరించారు.మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నియంత్రణ చట్టం-1994పై నిర్వ హించిన సమీక్షలో కలెక్టర్, డిసిపి రాజమహేంద్ర నాయక్, వైద్యాధి కారులతో సమీక్షించారు.ఈసంద ర్భంగా,జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్, మల్లిఖార్జునరావు వివరిస్తూ,జిల్లాలో 30 స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయినా,వాటిపై స్కానింగ్ధరలుపేర్కొనకపోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించామన్నారు. అంతేగాక స్కానింగ్ సెంటర్లో మొదటి సారి తప్పు చేస్తే 10వేల జరిమానాతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50 వేలు జరిమానా,మూడు సంవత్సరాలు జైలుశిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానాతో పాటు 5 సంవత్సరాలుజైలుశిక్షఉంటుందని తెలియజేసామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యాధి కారులు స్కానింగ్ సెంటర్లపై పర్య వేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘాపెంచాలన్నారు.ప్రధానంగా పాలకుర్తి వంటి మారు మూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు.ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని,అనుమతిపొందాలన్నారు.గైనకాల జిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యులు స్కానింగ్ సెంటర్లలో విధులు నిర్వహించాలన్నారు.ప్రతి ఒక్కరికి ఒక రిపోర్ట్ ఫామ్-ఎఫ్ ద్వారా ప్రతినెల 5వ తేదీన అంద జేయాలన్నారు.స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్చేయాలన్నారు. ఈసమీక్ష సమావేశంలోఎంసిహెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్,టిబిప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్,ఇమ్మ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణ కుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణతదితరులుపాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల దరఖాస్తుల ఆహ్వానం

### కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చల్ల సునిత



**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘీక శాస్త్రం బోధించుటకు మరియు ఇంటర్మీడియట్ లో గణితం బోధించుటకు ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ చల్ల సునిత ఒక ప్రకటనలో తెలియజేసారు.ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘీక శాస్త్రం బోధించుటకు అర్హత బిఈడి టెట్ అభ్యర్థులు, అలాగే ఇంటర్మీడియట్ గణితం బోధించుటకు పీజీ లో గణితం పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 31 లోపు ఆయా సర్టిఫికెట్ లతో కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో అప్లై చేసుకోవాలని కోరారు.జూలై 31 తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిగణ లోకి తీసుకోబడదని సూచించారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించినఎమ్మెల్యే,కడియం


### మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్,ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి.








**జనగామ నవభూమి ప్రతినిధి జులై(29)** నియోజక వర్గంలో మృతిచెందినకుటుంబసభ్యులను మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలసి పరామర్శించారు. జఫర్గడ్ మండలం సూరారం గ్రామం నందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తల్లి బదావత్ శాంతి ఇటీవల మరణించగా కలెక్టర్ కుటుంబ సభ్యులను ఓధార్చుతూ పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాల్యులర్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అనంతరం షాపల్లి గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చ కృష్ణారెడ్డి మరణించగా వారి చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ పరామర్శించారు. అదేవిధంగా కొనాయిచలం గ్రామంనందుమాజీ ఎంపిటిసి రడపాక.ఇంద్రయ్యతల్లి ఇటీవల మరణించగా ఆమె చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పిస్తూ వారి కుటుంబసభ్యులను ఓదార్చుతూ ఎమ్మెల్యేపరామర్శించారు. ఈకార్య క్రమాల్లోమండలప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ నాయకులతో

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఝాన్సీరెడ్డి

◆ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**పాలకుర్తి నవభూమి జూలై 29:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని,ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించి,నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కట్టుబడి ఉన్నారని,పలు అభివృద్ధి పనులకై ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు స్థానిక ఎన్నికల్లో మరో అవకాశం ఇవ్వాలని,ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే మా లక్ష్యమని,మీకున్న నాయకత్వ నైపుణ్యాన్ని,ప్రజలతో మమేకమయ్యే విధానాన్ని ఉపయోగించి ప్రజల్లో విశ్వాసం పెంచాలని,మహిళలు ఎన్నికలలో కీలకపాత్ర పోషించాలని,మీ క్షేత్ర స్థాయి పని పార్టీ విజయానికి మూలసాధనమని,మహిళల సమస్యలను, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల మధ్య చైతన్యం తీసుకురావాలని,యువతే మార్పుకు నాందని,మీలోని ఎనర్జీని కాంగ్రెస్ పార్టీకిఅంకితం చేస్తే పార్టీ పునఃస్థాపన సాధ్యమని,ప్రతి ఓటరుని వ్యక్తిగతంగా కలుసుకుని పార్టీ కోసం పాటు పడలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,మండలానికి చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా

# 58వ రోజు కార్యక్రమం





**నేరేడుచర్ల జులై 29 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 58వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 29.07.2025 మంగళవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులోని జనిగబావి ఏరియా యందు తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు %హ్‌తీవవ్ లకు గ్రూపులు ఏర్పాటు చేయుటకు %వీవజూఖె ్రా% లు సర్వే నిర్వహించటం జరిగినది. 13వ వార్డులోని జనిగబావి ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు మరియు 14వ వార్డు నందు మొక్కలు నాటడం జరిగినది మరియు 8వ వార్డు శాంతినగర్ నందు పాత పైప్ లైన్ డ్యామేజి కావటం వలన నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ య్రడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది. మెప్మా లు, ప్రజా ప్రతినిధులు, సభ్యులు, మరియు ప్రజలు హాజరయ్యారు.

# అట్టహాసంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ

◆ పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 29:**పురపాలక కేంద్రంలో మంగళవారం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అట్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, డి.ఎస్.పి ఆకాంక్ష యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి రాక కోసం స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఏర్పాటు చేసిన హెలి పాడ్ ఏర్పాటు చెయ్యగా మంత్రులు హెలిపాడ్ నువ్వు పోతే మరి దిగిన వెంటనే వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు జిల్లా యంత్రాంగం దిగిన వెంటనే ఘన స్వాగతాన్ని పలికారు .ఈ సందర్భంగా అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.పదేండ్ల బీఆర్ఎస్ పాలన పేద ప్రజల మఖ్యపెట్టి పబ్బం గడుపుకొని ప్రజలకు ఎగనామం పెట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. కానీ నేడు ఇందిరమ్మ ప్రజాపాలనలో మంత్రులు ప్రజల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ తెలంగాణలో పనిచేస్తుంది దొరల పాలన కాదు ప్రజాపాలనైనని సగర్వంగా చెప్పుతున్నారు. ఇప్పటికే దేశ చరిత్రలో ప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలోనే సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమ దారిన పట్టకుండా ప్రజలంతా సన్న బియ్యం అందిస్తూ ప్రజాపాలనకు అర్థం చెప్పింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు..రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల 78 లక్షల పాత రేషన్ కార్డులు ఉండగా ఇప్పుడు కొత్తగా అందించిన వాటితో మూడు కోట్ల 28 లక్షల నూతన రేషన్ కార్డులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. పదేళ్లుగా రేషన్ కార్డు చూడని ప్రజలకు నూతన రేషన్ కార్డులను అందించిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కి ఘనత దక్కుతుందని ఆయన అన్నారు. అన్ని హామీలను అమలు పరుస్తూ రైతు సంక్షేమం ,రాష్ట్ర అభివృద్ధి, సమగ్ర విధానంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రాన్ని శాసించే జిల్లాలలో ఉమ్మడి నల్గొండ ఒకటని ఆయన తెలిపారు. ఈ ప్రాంతం లోనే అత్యధిక సీట్లు సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి జిల్లా ముందుందని ఆయన అన్నారు. ఎందరో కార్యకర్తల త్యాగం కష్టం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆయన తెలిపారు.భువనగిరి నియోజకవర్గంలోకొంతకాలంలోనే పూర్తిస్థాయి అభివృద్ధి పరచడంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాత్ర ఎంతో ఉందని ఆయన కొనియాడారు. మూసి ప్రక్షాళన ధ్యేయంగా పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొదటగా పాదయాత్ర చేపట్టింది ఈ ప్రాంతంలో నేనని ఆయన గుర్తు చేశారు. బునాది గాని పిలాయిపల్లి ధర్మారెడ్డి పల్లి కాలువ 550 కోట్లను కేటాయించడంతోపాటు వాటి పనులను పూర్తి చేయడానికి ఎమ్మెల్యే తాపత్రయపడం గొప్ప విషయం ఆయన తెలిపారు. నిత్యం ప్రజల కోసం ఆలోచిస్తూ ప్రాంతా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కోసం ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి ముందుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు ధనిక రాష్ట్రమని గొప్పలు చెప్పి పేదలకు అన్యాయం చేసి ఉంది టిఆర్ఎస్ పాలనలోని ఉందని ఆయన తెలిపారు. కానీ నేడు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి హాయంలో ఇచ్చిన హామీలను అమలు పరచుకుంటూ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ ప్రజాపాలన లక్ష్యంగా పనిచేస్తూ ముందుకెళుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాట సివిల్ సప్లై రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్, భువనగిరి ఏఎంసీ చైర్మన్ రేఖ బాబురావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, నాయక్ తాసిల్దార్ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పోత్నా క్ ప్రమోద్ కుమార్, పింగల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత లవ కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురివి వెంకటేష్ గౌడ్, రేణిగుంట్ల లాలయ్య, మద్ది అంజిరెడ్డి , మరి రాజిరెడ్డి,నాయకులు గోరంటి సుదర్శన్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి,పకీరు మల్లారెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, అని రెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య, మన్నెం వెంకట్ రెడ్డి, బోదాస్ చిన్న ఈదయ్య, తోట శ్రీనివాస్, గునిగంటి వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు







## తెలంగాణరాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్ల విస్తరణకు కేంద్రం సహకరించాలి

### వరంగల్ ఎంపి,డాక్టర్ కడియం.కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని లోక్ సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం.కావ్య ప్రస్తావించారు. పిఎం ఈ డ్రైవ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి 2,800 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు ప్రతిపాదనను ఆమోదించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్లో ప్రశ్నించారు.ఎలక్ట్రిక్ బస్సులతో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ రక్షణతో పాటు, తెలంగాణ రవాణా రంగానికి నూతన శక్తినిస్తాయని ఎంపీ పేర్కొన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్రఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పందిస్తూ,ప్రామాణిక జీసిసి మోడల్ను మాత్రమే కేంద్రం ఆమోదిస్తోందనితెలిపారు.రాష్ట్రం సూచించిన హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం పథకంలో లేనందున, ఇంకా పరిశీలనలో ఉన్నదని చెప్పారు.ఈసందర్భంగా ఎంపీ డాక్టర్ కావ్యమాట్లాడుతూ,రాష్ట్రం తరపున మరిన్ని అంశాలు లేవనెత్తుతూ కేంద్రం రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విధానాల్లో మార్పులు చేయాలని అభ్యర్థించారు.అందులో భాగంగా తెలంగాణరాష్ట్రం తరపున 2,800 ఎలక్ట్రిక్ బస్సుల ప్రతిపాదనను కోరారు. హైబ్రిడ్ జీసిసి మోడల్ ద్వారా ఉపాధికిమద్దతు కల్పించా లన్నారు.సిఈఎస్ఎల్ ఆధ్వర్యంలో బస్సుల కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఈసంద ర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

### ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ



**భూపాలపల్లి/టేకుమట్ల/మహాముత్తారం జులై28 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలైనందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇటీవల కురిసిన వర్షాలకు కొత్త నీరు వాగుల్లోకి, బావి ల్లోకి వచ్చి చేరిందని, ఈ నీటిని తాగడం మూలంగా జ్వరాలు, వాంతులు, విరేచనాలతో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన వాపోయారు. ఇప్పటికే గ్రామాల్లో కొంతమంది వ్యాధులు బారిన పడ్డారని, గ్రామంలోని అందరికి సంక్రమించక ముందే వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి శిలపాక హరీష్ మాదిగ, మలహార్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.


## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం



**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం గంగారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాలతి పదవీ విరమణ పొందగా మండల విద్యాధికారి, యూనియన్ నాయకులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రధానోపాధ్యాయు రాలు మాలతి కి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు.గంగారం పాఠశాలలో మాలతి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు అని అన్నారు.అంకితభావంతో పని చేసిన మాలతిని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి శ్రీదేవి,ఎమ్మెర్సీ స్టాఫ్ నరివేద్ది సత్యనారాయణ,సుదర్శన్,ఐఆర్టీ సత్యనారాయణ,డిటిఎచ్ నాయకులు రాజేశం, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### సబ్ పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్



**మహాముత్తారం జులై29 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన సబ్ పోస్టాఫీస్ పరిధిలో ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందనీ సబ్ పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆధార్ అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఆధార్ లో మార్పులు మరియు నూతన ఆధార్ కావాల్సిన వారు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ బుర్రి శ్రీనివాస్ తెలిపారు.

# మాసాయిపేట రైలు దుర్ఘటనపై నాలుగో తరగతిలో

**రామయంపేట-నవభూమి:** నాలుగో తరగతి పాఠ్యాంశంలో మాసాయిపేట మానని గాయాన్ని చేర్చారు ఉపాధ్యాయులు. 11 ఏళ్ల క్రితం జరిగిన రైలు ప్రమాదంలో రుచిత అనే చిన్నారి చేసిన సాహసాన్నీ ఈ పాఠ్యాంశంతో గుర్తు చేశారు. 16 మంది చిన్నారుల ప్రాణాల్ని చిదిమేసిన ఈ దుర్ఘటనను తెలుగు పుస్తకంలో 'తెలుగు సాహస బాల - రుచిత' అన్న శీర్షికతో ముద్రించి విద్యార్థులకు బోధిస్తున్నారు. 2014 జూలై 24న మెదక్ జిల్లా మాసాయిపేట రైల్వే క్రాస్ వద్ద.. పట్టాలపై ఆగి ఉన్న స్కూల్ బస్సును, నాందేడ్ వెళ్తోన్న రైలు ఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్ సహా 16 మంది అభం శుభం తెలియని పిల్లలు మృత్యుశకటానికి బలయ్యారు. అప్పట్లో ఈ ఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ప్రమాదం ఓ సాహస బాలికను వెలుగులోకి తీసుకు వచ్చింది.

ఒకరినొకరు కాపాడుకోలేని అచేతన స్థితిలో కూడా.. ఇద్దరు తోటి వారి ప్రాణాలు కాపాడింది రుచిత అనే చిన్నారి. రైలు దగ్గరగా వ స్తోందని గమనించిన రుచిత, బస్సు ముందుకు కదలకపోవడంతో వెంటనే ఇద్దరు పిల్లల్ని కిటికీలోంచి తోసేసి, తాను దూకేసింది. రుచిత సాహసాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం సాహస బాలికగా గుర్తించి సత్కరించింది.



# టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మహాముత్తారం జులై29 నవభూమి:** మహాముత్తారం మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో బోధించుటకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ చైతన్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో సిఆర్టి హిందీ, పిజిసిఆర్టి ఇంగ్లీష్, పిజిసిఆర్టి ఎకనామిక్స్, పిజిసిఆర్టి కామర్స్, పిజిసిఆర్టి నర్సింగ్ సబ్జెక్టను బోధించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులలో స్థానికస్తులై ఉండాలని మరియు మెరిట్ లిస్టు ప్రకారం అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. దరఖాస్తులకు జూలై 30 చివరి తేది అని తెలిపారు. అలాగే ఇంటర్లో సిఇసి, ఎం పి హెచ్ డబ్ల్యు లో స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు ఎప్పుడు..?

**భూపాలపల్లి/మహాముత్తారం జులై29 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ఇందిరమ్మ ఇల్లు కోసం నిరుపేదలు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలలో మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం శరవేగంగా అమలు కాగా మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కాకపోవడం గమనార్హం. ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందని ఇల్లు లేని నిరుపేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల లిస్టు బయట పెట్టాలని వివిధ రాజకీయ పార్టీలు పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాలకవీడులో విలువైన పుస్తకాల పంపిణీ



**నేరేడుచర్ల జులై 29 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాలకవీడు ప్రాంగణంలో రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కొప్పుల రంగారెడ్డి గారి మనవరాలు గవిన్.ఐరా పుట్టినరోజు సందర్భంగా సుమారు రూ.3000 విలువగల ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసఫ్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య గారు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని, విద్యార్థుల విద్యాభివృద్ధికి వీరి సహకారం అమూల్యమని పేర్కొన్నారు. పాఠశాలకు విలువైన పుస్తకాలు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి లయన్ సరికొత్తల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు సైదులు, ఉపేందర్, స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 1నుంచి 15 వార్డులో పారిశుద్ధ సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో వినతి పత్రం




**నేరేడుచర్ల జులై 29 నవభూమిప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో నేరేడ్చర్లలో గల 1నుంచి 15 వార్డులో పారిశుద్ధ సమస్యల పై మున్సిపల్ కార్యాలయంలో పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలోవినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు హుజూర్నగర్ డివిజన్ అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి, పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి వేమునూరు పావని, డివిజన్ ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, మండల పి ఓ డబ్ల్యు అధ్యక్షురాలు పడిశాల మరియమ్మ, టౌన్ పిఓడబ్ల్యూ అధ్యక్షురాలు పసుపులేటి మల్లేశ్వరి, సిరికొండ శ్యామల, రూపాని చెన్నమ్మ,మీసాల సుజాత, షేక్ పర్వీన్, స టునాగేంద్ర తదితరులు

## సమస్యల పరిష్కారానికి 32వ వార్డును సందర్శించిన

# కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ వార్డు ఇంచార్జి మోయిజ్

**మిర్యాలగూడ నవభూమి, జులై 29:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక మార్పు అభివృద్ధికి మలుపు, స్వచ్ఛతపై తొలి అడుగు అనే వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని 32 వ వార్డు (బంగారుగడ్డ) కాంగ్రెస్ ఇంచార్జ్ అబ్దుల్ మొయిజ్ తో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ సందర్శించారు. ఆయా వార్డు పరిధిలోని సమస్యలను కాలనీవాసులతో తెలుసుకొని సత్వరమేపరిష్కరించేందుకుగాను, పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు పరిసరాల పరిశుభ్రత పై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు కమిషనర్ శ్రీనివాస్ వార్డులోని ఇంటింటికి ఇంచార్జ్ అబ్దుల్ మొయిజ్, మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డులో తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. వీధి దీపాల ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అవసరం ఉన్న ప్రతి చోట నూతనంగా సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. మురికి కాలవలు నిర్మించాలని, భాగ్యనగర్ కాలనీ రోడ్ నెంబర్ 1, బంగారుగడ్డ మసీదు వద్ద, బంగారుగడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపీహెచ్సీ)ల వద్ద కల్వర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. బంగారుగడ్డ వాటర్ ట్యాంక్ వద్ద రోడ్డు సమీపంలో ట్యాంకు వద్ద చెట్లు తొలగించి శుభ్రపరచాలని కోరారు వాటర్ ట్యాంక్ సమీపంలోని వినాయకుని మండపం వద్ద మన్యువల్ ఛాంబర్ కట్టాలని విన్నవించుకున్నారు. స్నేహ చికెన్ సెంటర్ ప్రక్కన ఉన్న రోడ్డు గుంతల మయంగా మారిందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు మరమ్మత్తు పనులనువెంటనే చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ అబ్దుల్ ఎండి.మొయిజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల





లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సహకారంతో బంగారుగడ్డ 32 వార్డును అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ,వార్డ్ ఆఫీసర్స్,జవాన్ సిబ్బంది,కాలనీవాసులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణకు మార్జిన్ స్టోపర్ల ఏర్పాటు

**మిర్యాలగూడ నవభూమి జూలై 29:-** మిర్యాలగూడలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బస్టాండ్ ఆవరణలో మెయిన్ రోడ్డుపై ఫుట్పాత్ వెంట ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ టీం ఆధ్వర్యంలో మార్జిన్ స్టాపర్లను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని బిఆర్ఎస్కెవి ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి నాజర్ ఆలీమీర్జా అన్నారు.. ట్రాఫిక్ సమస్యలో భాగంగా మన మిర్యాలగూడలో పూర్తి మార్కెటింగ్ వచ్చేసి బైపాస్ హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుంచి రౌండ్ వరకు మెయిన్ రోడ్డుపై పూర్తి గృహ అవసరాలు, మానవ అవసరాలకు అవసరమైన అన్ని ఉపకరణాలు ఒక్క కిలోమీటర్ పరిధిలోనే జరుగుతున్నవి మన మిర్యాలగూడ దిన దిన అభివృద్ధి చెందుతుంది. ఎన్నో షాపింగ్ మాల్స్ మరెన్నో పెద్ద పెద్ద మార్కెటింగ్ సంస్థలు మిర్యాలగూడలో ఏర్పాటు అవుతున్నవి దీనికి అనుగుణంగా ప్రజల రవాణా కూడా బాగా పెరుగుతుంది. అందులో భాగంగా మిర్యాలగూడలో నూతనంగా వెడల్పు చేసి నిర్మించిన రోడ్డుపై ట్రాఫిక్ సమస్య చాలా జటిలం అయ్యింది. ట్రాఫిక్ సమస్యను ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, టీం బాగా పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ నియంత్రిస్తూ ఎప్పటికప్పుడు నూతన పంథాను మిర్యాలగూడలో ట్రాఫిక్ వారు రూపొందించ్చారు అందులో భాగంగా మంగళవారం మిర్యాలగూడ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా సాగర్ రోడ్డు, రౌండ్, నల్లగొండ రోడ్డు ఇరువైపులా మార్జిన్ స్టాపర్లను ఏర్పాటు చేసి ఆటోలను అక్కడ ఆపి ప్యాసింజర్లను దింపేందుకు వెసులుబాటును కల్పించారు. ఆటో డ్రైవర్లు, ఓనర్లు వ్యాపారులు, ప్రజలకు



ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆ మార్జిన్లోనే ఆటో లను ఆపి పాసింజర్లను దింపాలన్నారు. ప్యాసింజర్లు , ఆటో డ్రైవర్లు ఓనర్లు సహకరించాలని కోరారు. మిర్యాలగూడలో మొట్టమొదటిసారిగా స్టాప్ మార్జిన్ ఏర్పాటు చేసిన డీఎస్పీ రాజశేఖర్ రాజు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ టీంకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు

## పీ4 కార్యక్రమం కింద

# మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ
- ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ కోసం సన్నద్ధం కావాలి



**అనంతపురం, జులై 29 నవభూమి :**పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 కార్యక్రమం, పెన్షన్ల పంపిణీ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 18 వేలకుపైగా బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. డిపిఓ, జిల్లా పరిషత్, డిఆర్డిఏ, మైన్స్, పరిశ్రమలు, లీగల్ మెట్రాలజీ, కాలేజీ ఎడ్యుకేషన్, ఫుడ్ ఇన్స్పెక్టర్, కమర్షియల్ టాక్స్, రెవెన్యూ, డ్రగ్స్, మెప్మా, తదితర శాఖల పరిధిలో స్టేక్ హోల్డర్లకు అవగాహన కల్పించి మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకుని మార్గదర్శుల గుర్తింపులో వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆగస్టు 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం ఒకరోజు ముందుగానే బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. సచివాలయ ఉద్యోగుల బదిలీలు అయిన నేపథ్యంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి పెట్టి ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలను ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ %డ% చైల్డ్ ఈకేవైసీ, తల్లికి వందనం గ్రీవెన్స్, ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు, మన మిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్, సిటిజన్ ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదవుతోందని, పూర్తిగా నమోదయ్యేలా దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఆర్డిఏ పిడి శైలజ, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా పరిశ్రమల శాఖ జడ్ఎం శ్రీనివాసరావు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి



**నేరేడుచర్ల జులై 29 నవభూమిప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలనిఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ. అన్నారు మంగళవారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని చేయూత పెన్షన్ దారుల మండల సమావేశ%శీ% ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవెల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతననిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆగస్టు 1న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ అండ్ ఫంక్షన్ లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారనికనుక నియోజకవర్గంలోని చేయూత పెంచందారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గద్దం కాశీం, జిల్లా అధ్యక్షులు చింత సతీష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు అధికార ప్రతినిధి పాల్వాయి ఉదయ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల ఇన్చార్జి గజ గంటి రాము,వికలాంగుల హక్కుల పోటు సమితి నియోజకవర్గ నాయకులు ఇంద్రాల పిచ్చయ్య ,కాలం శ్రీనివాసరావు ,బంటు పుల్లయ్య,మహిళా నాయకురాలు వల్లెపు రూపా రాణి, వీర నాగలక్ష్మి ప్రశాంతి, గోపి ,రాజు ప్రదీప్, లక్ష్మణరావు, పల్లెపంగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశ్ నగర్ యుపిహెచ్సీలో సీజనల్ వ్యాధులకు మందులున్నాయా లేదా తనిఖీ

## చేసిన డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్







**మిర్యాలగూడ నవభూమి జూలై 29:-** మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులున్నాయా లేదా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, డెంగ్యూ, మలేరియా జ్వరాల టెస్టింగ్ కిట్స్ ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. పరిశీలించి స్టాక్ అయిపోతే వెంటనే తెప్పించాలని కోరారు. కేంద్రం ల్యాబ్ లో డెంగ్యూ, మలేరియా జ్వర పరీక్షలు నిర్వహించగా నెగెటివ్ వచ్చాయని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి వివరించారు. అర్బన్ పీహెచ్సి పరిధిలో ఉన్న 13 ఎస్సీ, ఎస్టీ? బిసి, మైనారిటీ గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఉండాలని, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ నిపుణ్ ఉన్నారు.

# విద్యుత్ ఫీడర్స్ విభజన, విద్యుత్ రంగం పునరుద్ధీకరణ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**బాపట్ల - నవభూమి :** విద్యుత్ ఫీడర్స్ విభజన, విద్యుత్ రంగం పునరుద్ధీకరణ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె విజయానంద్ తెలిపారు. విద్యుత్ ఫీడర్స్ విభజన, విద్యుత్ రంగం పునరుద్ధీకరణ పథకం అమలు తీరుపై విద్యుత్ శాఖ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తెలిపారు. బాపట్ల జిల్లాలో మొత్తం 62 పనులు మంజూరు కాగా, 59 పనులకు సర్వే పూర్తయిందన్నారు. ఇప్పటికే 16 పనులు పూర్తికాగా, 20 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నేటికీ 15 పనులు ప్రారంభించక పోవడం ఏమిటని గుత్తేదారులను నిలదీశారు. మిగిలినవి వివిధ దశల్లో ఉండడంపై ఆరా తీశారు. ఫీడర్ విస్తరణ, ఆధునికీకరణ, అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. 33 కెవి సబ్ స్టేషన్ లో ఓవర్లోడ్ అవుతున్న 12 ఫీడర్ విస్తరణ పనులలో 9 పూర్తి కాగా, మూడు మొదలు గాకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు చేయడంలో గుత్తేదారులు జాప్యం చేయడం ఏమిటని నిలదీశారు. కాలం చెల్లిపోయిన విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి ప్రాంతంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. తీర ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు దెబ్బతింటున్నాయని అధికారులు సిఎస్ దృష్టికి తెచ్చారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. పనులు వేగంగా చేయాలని, నాణ్యతతో ఉండాలని మార్గ నిర్దేశం చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వేగంగా పూర్తి చేయాలని సి ఎస్ కె విజయానంద్ ఆదేశించారు. జిల్లాలో 71,025 స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని లక్ష్యం కాగా ఇప్పుడు వరకు 50,108 మీటర్లు బిగించామన్నారు. మిగిలినవి త్వరలోనే ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ తీగల ఏర్పాటు, నిర్వహణ పర్యవేక్షణపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందన, ప్రజాభిప్రాయ సేకరణలో ఐదు ఫీడర్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని గుర్తించామన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోరా... అంటూ.. అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ అంతరాయంలో సమయానికి మించి విద్యుత్ విడుదల చేయలేకపోతే ఉపేక్షించేది లేదన్నారు. కండెక్టర్లు, విద్యుత్ పరివర్తకాలు, ఫీడర్ చానల్స్ మార్చుకోవాలన్నారు. ఇంకొల్లు, నిజాంపట్నం, బాపట్లలో లో ఓల్టేజ్ సమస్య ఎందుకు వస్తుందని అధికారులను ప్రశ్నించారు. వీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే ఫిర్యాదులు మరోసారి పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి స్పష్టం చేశారు. లో ఓల్టేజి, హై ఓల్టేజి, ట్రిప్పింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజలకు నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆర్ డి ఎస్ ఎస్ హెచ్ డి ఫైడ్ సర్వీసెస్ పది పనులు త్వరగా చేపట్టాలన్నారు. సబ్ స్టేషన్ లో విద్యుత్ తీగలు పర్యవేక్షణపై అధికారుల దృష్టి ఉండాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాకు తరుచూ అంతరాయం ఏర్పడుతుందన్నారు. 33 కెవి సబ్ స్టేషన్ ట్రిప్పింగ్ పునరుద్ధరణలో 53:27 నిమిషాలు ఎందుకు సమయం పడుతుందని ఆయన ఆరా తీశారు. నెల రోజుల్లో సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి నెల విద్యుత్ బిల్లుల డిమాండ్ రూ.99 కోట్లు ఉందన్నారు. ఇప్పటివరకు రూ.82కోట్లు బిల్లులు చెల్లింపులు జరగాయన్నారు. మూడు రోజుల గడువులో నూరు శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. అన్ని రకాల పరిశ్రమల నుంచి రూ.100 కోట్లు విద్యుత్ బకాయిలు రావాల్సి ఉండగా, గృహాల నుంచి రూ.102 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీ చీఫ్ సెక్రటరీ చెప్పారు. పర్యావరణానికి ఎలాంటి హాని లేని సౌర విద్యుత్ వినియోగంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద బాపట్ల జిల్లాలో 8,844 మంది రైతులకు సౌర విద్యుత్ పంపుసెట్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. లక్ష్యాలు చేరుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఏపీ సీపీడీసీఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, విద్యుత్ శాఖ డైరెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

